Regd. No: H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 18-2-1977

Phones Office 990
Resi: 606

క్రొత్త డిజైనులు కోరుకొనువారు
మఫత్‌లాల్
గ్రూప్ మిల్స్ షో రూం
ట్రంకురోడ్డు - నెల్లూరునకు
విచ్చేయండి.
అనుమతిపొందిన
తొండెపు బ్రదర్సు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 7

ఎన్నికల గుర్తులు
బ్యానర్లు, టిన్నిల్స్, సినిమా స్లయిడ్లు
తయారుగావున్నవి.
సంప్రదించండి
BSTD 1946
—ముని ఆర్ట్సు—
Regd Unit
సంతపేట - నెల్లూరు,
ఆకర్షణీయమైన ఎన్నికల గుర్తులు
(కటౌట్స్) చేయుటలో ప్రఖ్యాతి
గాంచిన సంస్థ.

## రాష్ట్రంలో జగ్‌జీవన్‌రాం కాంగ్రెస్ ప్రభావం

ముందు ఏర్పడిన జనతాపార్టీకంటె వెనకగా వచ్చిన జగ్‌జీవన్‌రాం కాంగ్రెసు వాదిగా ముందుకు దూసుకుపోతున్నదనిపిస్తున్నది ఈ కొత్త కాంగ్రెసు ప్రభావం ఆంధ్రప్రదేశ్‌లో రానున్న ఎన్నికలలో కనిపిస్తుందని రాజకీయ వర్గాల భావన. ఇంతవరకు ఈ కొత్తపార్టీలో ముగ్గురు మాజీ మంత్రులు—శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, శ్రీ చింతలపాటి సీతారామ వరప్రసాదమూర్తి రాజు, శ్రీమతి సదాలక్ష్మితో సహా పలువురు శాసనసభ్యులు, మాజీ సమితి అధ్యక్షులు సర్పంచ్‌లు ఎక్కువ మంది సభ్యులు చేరారు. ఒకవంక జనతా పార్టీతోనూ, మరొకవంక కమ్యూనిస్టు పార్టీతోను ఈ కొత్తపార్టీవారు ఎన్నికల ఒప్పందం చేసుకుంటున్నారు. చివరకు ఎన్నికలలో ఏ యే వర్గాలు ఎట్లా వున్నప్పటికీ ఈ కొత్తపార్టీ స్థాపనవల్ల కాంగ్రెసుపైన, తద్వారా రాష్ట్రరాజకీయాలపైన ప్రభావం వుండగలదు. వాస్తవానికి, జనతాపార్టీకంటే, జగ్జీవన్‌పార్టీ స్థాపన వల్లనే దేశ రాజకీయాలలో సంచలనం కలిగిందని భావిస్తున్నారు—ఈ పార్టీస్థాపనకు గల కారణాలు ఏమయినప్పటికీ.

**మా హైదరాబాదు విలేఖరి**

కాంగ్రెసులో ఎప్పుడు చీలిక ఏర్పడినా అది వ్యక్తిగత కారణాలవల్లనేనని మాత్రం నిస్సంకోచంగా చెప్పవచ్చు. అదేవిధంగా ప్రస్తుతం ఈ కొత్తపార్టీ స్థాపనకు గల కారణాలుకూడా వ్యక్తిగతమైనవే. రాష్ట్రంలో కొందరు ప్రముఖులు మాతృసంస్థను వదలి, కొత్తసంస్థలో చేరడం కూడా వ్యక్తిగత కారణాలవల్లనే. శ్రీ లక్ష్మణ బాపూజీ గానీయండి, శ్రీ మూర్తిరాజు శ్రీమతి సదాలక్ష్మి గానీయండి—వీరంతా వ్యక్తిగత కారణాలవల్లనే కాంగ్రెసునుండి నిష్క్రమించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ కొత్త పార్టీకి సంబంధించిన ఒక వింత విశేషమేమంటే, రిటైరయిన ఉన్నతోద్యోగస్థులు కూడా యిందులో చేరడం. మొన్నటివరకు యిద్దరు రిటైరయిన ఐ.ఏ.యస్. ఉద్యోగులు చేరారని ప్రకటించబడింది. అంతేకాక, నగరంలోని పలువురు ప్రతిపక్ష రాజకీయవాదులుకూడా ఈ పార్టీలో చేరినారు. అందువల్ల, జగ్జీవన్‌పార్టీ జనతాపార్టీ కంటే, ప్రోగ్రెసివ్ పార్టీ అనే అభిప్రాయం ఏర్పడింది కూడాను.

మరొక విశేషమేమంటే, రాష్ట్రశాఖకు

—కొరవ 12 వ పేజీలో

## నెల్లూరులో ఆఖరుకు ముఖాముఖిపోటీ?

నెల్లూరు పార్లమెంటు నియోజక వర్గానికి నామినేషన్లు దాఖలు చేసినవారు—

దొడ్డవరపు కామాక్షయ్య (కాంగ్రెస్)
తుమ్మగుంట ప్రచండ భానురాజు (మార్క్సిస్టు)
తుమ్మలపాటి రమణయ్య (డమ్మీ మార్క్సిస్టు)
ఇందూరుపల్లి రమణయ్య (స్వ)

ఇందులో తుమ్మలపాటి రమణయ్య విత్‌డ్రా చేసికుంటాడు ఇందుకుపల్లి రమణయ్య వేయడనుకున్నారు, కానివేసి కూర్చున్నాడు 20 తేది వరకు చూద్దాం.

మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ భానురాజు స్వస్థానం బాపట్లట. కావలిలో చదువుకొని, నెల్లూరులో పార్టీసేవ చేస్తున్నాడట.

నెల్లూరులో మార్క్సిస్టు పోటీ కామాక్షయ్య అదృష్టమనే అనాలి!

* * *

ఒంగోలు నియోజక వర్గానికి ఐదుగురు వేశారు—

పులి వెంకటరెడ్డి (కాంగ్రెస్)
ఎం. వెంకయ్యనాయుడు (జనత)
గుజ్జుల యులమందారెడ్డి (సి. పి. ఐ.)
కె. కన్నయ్య (స్వ)
ఐ. సి. కొండయ్య (స్వ)

**అభ్యర్థులు**

చివరి యిద్దరు గతపర్యాయంకూడా పోటీచేసినవారు.

పులి వెంకటరెడ్డి, యులమందారెడ్డి మనకు పూర్వపరిచితులు. ఇద్దరూ కనిగిరీయులు. వెంకయ్యనాయుడు నెల్లూరు తాలూకా చౌటపాలెంవాసి; 27 ఏళ్ళ యువకుడు; ప్రాక్టీసు ప్రారంభించబోతూ అభ్యర్థి అయిన లా గ్రాడ్యుయేటు. తాను జనసంఘంలో ఏనాడూ సభ్యుడ్ని కాదంటున్నాడు వెంకయ్యనాయుడు; అభిమాని

—కొరవ 12 వ పేజీలో

దేశ సుస్థిరతకు, దేశ సౌభాగ్యానికి

కాంగ్రెస్‌కే మీ ఓటు!



తరతరాలుగా విస్మరింపబడిన అనాదరింపబడిన హరిజన గిరిజన బలహీనవర్గ ప్రజల అభ్యుదయంకోసం ఇరవై సూత్రాల ఆర్థికపథకంద్వారా అహరహం కృషిచేస్తున్న కాంగ్రెస్ సంస్థ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నెల్లూరు పార్లమెంటు నియోజక వర్గానికి నన్ను అభ్యర్థిగా నియించారు.

గత ఆరేళ్ళుగా ఈ నియోజకవర్గ ప్రతినిధిగా పార్లమెంటులోను, వెలుపలను విశ్వాసపాత్రంగా, చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో నేను సేవచేస్తున్న విషయం తమకు తెలిసిందే.



ఇవి మామూలు ఎన్నికలుకావు: దేశజాతకాన్ని నిర్ణయించగల అతి కీలకమైన ఎన్నికలు— బలమైన కేంద్రాన్ని కోరుతున్నది కాంగ్రెస్; సమర్థమైన నాయకత్వం గలది కాంగ్రెస్; సుస్థిరప్రభుత్వాన్నివ్వగలిగింది కాంగ్రెస్; శాంతి ప్రగతి సౌభాగ్యాలవైపు దేశాన్ని పురోగమింప చేయగలిగింది కాంగ్రెస్.



అటువంటి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా నాకు
ఓటుచేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

—డి. కామాక్షయ్య

## అపూర్వం, అద్వితీయం!

# ఒకే వేదికమీద 45 జంటలు!




ఒకే వేదిక మీద బాసికాలు కట్టిన నూతన వధూవరులు— ఈ ఆదర్శ కృషిని గూర్చి వివరిస్తున్న అల్లూరు ఆదిశేషారెడ్డి

గూడూరు రోటరీ, లయన్స్, సంస్కృతి సమ్మేళనాల 'గ్రాండ్ అలయన్స్' జనవరి 30 తేదీ ఉదయం శ్రీ టి. ఎస్. రాయలు విన్సర్ పాలెస్‌లో ఒకేముహూర్తంలో 45 జంటలకు పెళ్ళిళ్ళు జరిపించింది. దీన్ని మన జిల్లా చరిత్రలో అద్వితీయం, రాష్ట్ర చరిత్రలో ద్వితీయం అన్నాము గతవారం మేము. జిల్లాలో ఇటువంటి సామూహిక వివాహాలు ఇంతదాకా జరగలేదు; రాష్ట్రంలో ఆమధ్య ఖమ్మంలో మాత్రం జరిగాయి.

ఇవి సామూహిక వివాహాలు మాత్రమే కాదు; వీటిలో 29 కులాంతర వివాహాలు కూడా ఉన్నాయి. అందులో బ్రాహ్మణులకు హరిజన గిరిజనలతో జరిగిన పెళ్ళిళ్ళు నాలుగు. ఆ సంస్కారవంతులు వీరు: గూడూరు-శింగరాజు కృష్ణమూర్తి (బ్రాహ్మణ) ఏకసిరి ఈశ్వరమ్మ (గిరిజన); ఎం. ఆనందరావు (బ్రాహ్మణ), ఏకసిరి పెంచలమ్మ (గిరిజన); ఆర్. చిన్నయ్య (ముత్రాసి), హైమవతి (బ్రాహ్మణ); గంధవు గోవిందు (గిరిజన), టి. ప్రభావతి (బ్రాహ్మణ). క్రైస్తవులకు, ముస్లిములకు హిందువులతో జరిగినవి: ఆర్. ఏసురత్నం (క్రైస్తవ), జి. కస్తూరి బి.ఎ. (వన్నెకాపు). ఆర్. చంద్రప్రసాద రావు (బలిజ), టి. కస్తూరిబాయి (క్రైస్తవ); ఎస్. కె. సుభాని (ముస్లిం)-ఎర్రారి సుశీల (హరిజన); సయ్యద్ నస్రీన్ (ముస్లిం). సి. లక్ష్మీనారాయణమ్మ ([illegible]).

కులాంతర వివాహాలు కాక, మిగతా 16 పెళ్ళిళ్ళు సవర్ణుల మధ్య జరిగినవి. మొత్తం 45 మంది వధూవరులు ఒకే వేదిక మీద, ఒకే ముహూర్తంలో పెళ్ళిళ్ళు చేసుకుంటుంటే చూడడానికి రెండు కళ్ళు చాలలేదు! 'కళ్యాణమే వైభోగమే' అన్నట్లు శోభాయమానంగా, నయనానందకరంగా, హృదయాహ్లాదకరంగా జరిగిన ఈ శుభకార్యానికి మేళతాళాలు మొదలు మంగళసూత్రాలదాకా అన్నీ 'రోలనం' సభ్యులే భరించి ఉన్నారు. అనంత సభ్యుల్లో సంపన్నులు, మహిళా మండలీయులు, ఇతరదాతలు 45 బంగారు మంగళసూత్రాలు చేయించి యిచ్చారు. జపాన్ మైకా ఫ్యాక్టరీ నేత శ్రీ షూజీకాటో ఈ తంతు చూచి ఆశ్చర్యచకితులై, రెండు మంగళసూత్రాలను బహూకరించాడు కూడా! అంతేకాదు; వివాహానంతరం సంస్కృతి సమ్మేళనాధ్యక్షుడు శ్రీ అల్లూరు ఆదిశేషారెడ్డి, సామూహిక యజమాని శ్రీ రొక్కం వెంకటరమణయ్య అతిథులకు షడ్రసోపేతమైన విందుభోజనం పెట్టి పంపించారు.

పెళ్ళిళ్ళ తర్వాత ఎ. ఎస్. పి. శ్రీ కె. ఎస్. వ్యాస్ అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ అల్లూరు ఆదిశేషారెడ్డి సభను ప్రారంభించారు; ప్రతి ఏడూ యిదే విధంగా 'రోలనం' ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు జరుపుతామని, తాను ఐదు బంగారు మంగళసూత్రాలు, ఐదు జతల నూత్న

—తరువాత 8 వ పేజీలో

### జిల్లావార్తలు

## కుక్కపిల్ల- అగ్గిపుల్ల - సబ్బుబిళ్ళ- అంటే?

### —వెంకటగిరిలో శ్రీశ్రీ

వెంకటగిరి విశ్వోదయ కాలేజి రాజకీయాలకు సెలవు పెట్టి, నాలుగురోజులపాటు సాంస్కృతికోత్సవాలను ముచ్చటగా జరుపుకున్నది. కాలేజిలో అసలు గొడవలే లేవనిపించింది ఆ పొందిక, ఆ వాతావరణం చూస్తే! ప్రిన్సిపాల్ శ్రీ చలపతి రావు సమర్థులుగదా! అయితే ప్రేక్షకులు ఒక విశేషాన్ని గమనించకపోలేదు. ఉత్సవాల మొదటిరోజు కరస్పాండెంటు ఇంచార్జిగా శ్రీ బి. పద్మనాభదాస్ మాట్లాడితే, మూడో రోజుకల్లా అసలు కరస్పాండెంటు శ్రీ వి. సుబ్బారాయులు వేదిక మీద ప్రత్యక్షమయ్యారు! ఇక ఉత్సవాల ముచ్చట్లు సంక్షిప్తంగా చెప్పుకుందాం—

31 తేది సాంస్కృతికోత్సవాలను హాస్యనటుడు శ్రీ మాడా వెంకటేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ సి. వి. ఎస్. శర్మ అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ శ్రీ వై. వి. చలపతిరావు సదస్యులకు స్వాగతం పలుకుతూ, కళాక్షేత్రాంగణాలలో వెంకటగిరి పేరెన్నికగన్నదని, తరతరాలుగా [illegible] రాజపోషణే యిందుకు

—తరువాత 10 వ పేజీలో



ఉత్పత్తిని పెంచడంలో
వృధాను తగ్గించటంలో
కార్మికుల తోడ్పాటు

దాదాపు ఒక సంవత్సరం క్రితం పరిశ్రమలో కార్మికులు పాల్గొనే పథకం (20 సూత్రాల కార్యక్రమంలో 15వ సూత్రం) ప్రారంభించారు.

కేంద్ర ప్రభుత్వంలో 356 విభాగాల్లో ఇప్పటికే ఈ పథకాన్ని అమలు పరచిన ఫలితంగా ఉత్పత్తి, పనిలో సామర్థ్యం పెరిగాయి. వృథా కావటం తగ్గింది. ఒకదాని తర్వాత ఒక విభాగంలో లక్ష్యాన్ని మించిన ఉత్పత్తి జరిగింది.

రాష్ట్రాల్లో 1079 విభాగాలు ఈ పథకాన్ని అవలంభించాయి. వీటిలో కొన్నింటిలో 500 కన్న తక్కువ మంది కార్మికులున్నారు.

లాభాలు విస్తరించాయి : దేశం ప్రగతి పథంలో పయనిస్తోంది.

davp-76/655

నవయుగ

ఇది నవయుగం పిలుపు
ఇది 'నవయుగ' అవతరణ
నెల్లూరులో మరొక క్రొత్త
హోటల్ –
క్రొత్తరుచులకు, పరిశుభ్రతకు నిలయం

తే 20-2-77 ది శుభప్రారంభం

# హోటల్ నవయుగ

మాంసాహార భోజనశాల

[ట్రంకురోడ్డు– ముత్తరాజు గోపాలరావువీధి
నిర్మల వక్కపొడి 'మోరూము' ఎదురువీధి]

మీకు ఇదే మా హార్దిక స్వాగతం.
మీ ఆదరణే మాకు మహద్భాగ్యం!

— బెజవాడ నాగేశ్వరరావు
ప్రొప్రయిటరు.



PHONE : 2010

# గ్రీన్ లాండ్స్ రెస్టారెంట్

ఆంధ్రప్రదేశ్ సిటీవనరుల శాఖామాత్యులు
గౌ. శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు
తే 20-2-77 దిన
ప్రారంభోత్సవము కావించెదరు.

## GREEN LANDS RESTAURANT

NON VEGETARIAN - AIR CONDITIONED
A. C. S. PARK, TRUNK ROAD, NELLORE.



# జనతా ఎంటర్ ప్రైజెస్

ఫోన్ : 1888
రూమ్ నెం. 12. జలగం వెంగళరావు బిల్డింగ్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు.

మా టెలివిజన్, మోటారుసైకిల్ స్కీములలో
మొదటి సంయుక్త (Combined) డ్రా
ఫిబ్రవరి 19 తేది శనివారం సా. 5-6 గం. మధ్య
కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు మేడపై జరుగుతుందని
ప్రకటించడానికి సంతోషిస్తున్నాము.
ఈ మొదటి డ్రా కు
జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు
శ్రీ ఆనం వివేకానందరెడ్డిగారు
డ్రా కమిటీ చైర్మన్‌గా వుంటారు.
లక్కీ డ్రా
సినీతార కుమారి జయచిత్రచేత
లోన్ డ్రాలు
సినీనటులు మురళీమోహన్, గిరిబాబులచేత
తీయించబడును.
ఈ డ్రాలో పాల్గొనదలచిన సభ్యులకు 19 తేది వరకూ చివరి అవకాశం
వుంటుంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోడానికి త్వరపడండి!
తమ టిక్కెట్లతో డ్రాకు హాజరుకావలసిందిగా సభ్యులందరిని ఆహ్వానిస్తున్నాము.



జరుగుతున్న మహిళా దశాబ్దంలో
మగువలకు మా కానుక

# మేనక

బ్రాండ్
బంగారు కవరింగ్
నగలనే వాడండి




రాధ లేడీస్ సెంటర్, చిన్నబజార్, నెల్లూరు.






# నవభారత్ టుబాకో కంపెని, హైదరాబాద్

— హోల్ సేలర్సు —
N. S. R. & CO., NELLORE
వారు ఏర్పాటుచేసిన కన్‌జూమర్ బ్రేడ్ స్కీముయొక్క
'డ్రా' ను




30-1-77 తేది సాయంత్రం 3 గంటలకు నెల్లూరు N. S. R & CO, ఆఫీసునందు
శ్రీ పుట్టా బలరామిరెడ్డి, మాజీ మునిసిపల్ కౌన్సిలర్ — శ్రీ సోమిశెట్టి చినశేషయ్య, అధ్యక్షులు, ది నెల్లూరు క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ — శ్రీ రాచపూటి పెంచలయ్య, మేనేజింగ్ పార్ట్‌నరు, శ్రీ రంగనాథ ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్
తదితర ప్రముఖుల సమక్షమున జరిగిన "డ్రా" ఫలితములు

| | | గెలుపొందిన నెంబరు | కన్సొలేషన్ బహుమతులు | |
|---|---|---|---|---|
| మొదటి బహుమతి (ఒకటి) | సైకిలు | 12764 | 12763 | 12765 |
| రెండవ బహుమతులు (రెండు) | ట్రాన్సిస్టర్సు | 32109 | 32108 | 32110 |
| | | 17168 | 17167 | 17169 |
| మూడవ బహుమతులు (పది) | ఫ్లాస్కులు | 31785 | 31784 | 31786 |
| | | 31523 | 31522 | 31524 |
| | | 14553 | 14552 | 14554 |
| | | 27502 | 27501 | 27503 |
| | | 23450 | 23449 | 23451 |
| | | 29186 | 29185 | 29187 |
| | | 14531 | 14530 | 14532 |
| | | 14000 | 13999 | 14001 |
| | | 14595 | 14594 | 14596 |
| | | 14317 | 14316 | 14318 |

## నాల్గవ బహుమతులు (ఇరవై ఐదు) గొడుగులు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 10573 | 16945 | 17938 | 20684 | 33346 | 31397 | 31882 | 10882 |
| 30985 | 25695 | .0469 | 28829 | 19585 | 33515 | 29272 | 10986 |
| 29864 | 34650 | 12333 | 24709 | 16296 | 32084 | 10140 | 19275 |
| | | | | | | | 18247 |

## ప్రత్యేక బహుమతులు (100) క్యాష్‌బ్యాగ్‌లు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 19874 | 13212 | 34392 | 32380 | 19939 | 23497 | 28794 | 10676 | 14627 | 34390 |
| 12677 | 13876 | 34970 | 34841 | 23067 | 24870 | 28682 | 13664 | 14667 | 30995 |
| 21950 | 31276 | 19378 | 25425 | 21797 | 30627 | 21918 | 25929 | 23315 | 29936 |
| 21900 | 31598 | 33978 | 34845 | 33745 | 25229 | 34777 | 18430 | 24990 | 26936 |
| 31972 | 15087 | 18745 | 13144 | 21377 | 34620 | 25857 | 21949 | 24520 | 21934 |
| 19052 | 34724 | 26581 | 25804 | 23775 | 25092 | 24081 | 31046 | 10069 | 31634 |
| 33732 | 32599 | 32525 | 26654 | 25927 | 23082 | 26203 | 26961 | 10555 | 34361 |
| 27421 | 18679 | 32062 | 15564 | 25741 | 31999 | 26735 | 13269 | 30581 | 33977 |
| 30984 | 18878 | 26875 | 15968 | 28025 | 14897 | 24763 | 13969 | 29268 | 19865 |
| 33875 | 25809 | 20765 | 19339 | 23492 | 16543 | 15603 | 13628 | 34230 | 26435 |

గమనిక:— గెలుపొందిన నెంబరుగల సభ్యులు 28-2-77 తేదిలోగా N. S. R. & CO., 13/190, ఆచారివీధి, (కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకి ఎదురుగా) నెల్లూరు వారివద్ద తెలిపి వారివారి కూపన్సు తీసుకొనివచ్చి బ్రయిజులను పొందవలెను. తదుపరి తెలిపినయెడల బ్రయిజుపొందు అవకాశము వుండదు. 28-2-77 తేది తదుపరి వచ్చిన కూపన్సు చెల్లవు.

షరా:— ఫిబ్రవరి 5-2-77 నుండి 'మజా' బ్రాండ్ సిగరెట్ ప్యాకెట్ ఖరీదు 0-50 పైసలు నిర్ణయించట మైనది. హోల్‌సేలర్సు, రిటైలర్సు, పాన్‌వాలాలు వారివారివద్ద ఆ తేదినాటికి నిల్వవున్న సరకు 28-2-77 లోగా N. S. R. & CO., నెల్లూరు వారికి తెలిపి Difference సిగరెట్ స్టాక్స్ మా ఆఫీసునుండి పొందండి.
మరియొక గొప్ప అవకాశము: సిగరెట్ హోల్‌సేలర్స్, రిటైలర్స్, పాన్‌వాలాలు స్టాక్ మార్పిడికి యిస్తున్నాం పొందండి.

చట్టబద్ధమైన హెచ్చరిక:- పొగత్రాగుట హానికరం.


Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)